M - 7

# సంగ్రహణాత్మక మదింపు - 1 - అక్టోబరు 2019

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - ఎ & బి

| తరగతి :7) | (గరిష్ఠ మార్కులు:80) | (సమయం : 2.45 ని॥ |
|---|---|---|
| మార్కులు: 60 | పార్టు - ఎ | సమయం: 2.15 ని॥ |

*విద్యార్థులకు సూచనలు:*

1. మొదటి 15 ని॥లు ప్రశ్నాపత్రం చదివి, అర్థం చేసుకోండి.
2. పార్ట్ 'ఎ' కి సంబంధించిన సమాధానములను ప్రత్యేక సమాధాన పత్రంలో రాయండి.
3. పార్ట్ 'బి'లో సమాధానాలు రాసి, పార్ట్ 'ఎ' సమాధాన పత్రమునకు జతచేయాలి.

* * *

*I. అవగాహన-ప్రతిస్పందన (20 మార్కులు)*

*అ) ఈ క్రింది గద్యాన్ని చదివి, తప్పొప్పులను గుర్తించండి.* 5×1=5

గణపతిదేవుడు చాలా శక్తి సంపన్నుడు. అతడు రాజ్యపాలన చేసినన్ని రోజులు సామంతులు అణగిమణగి ఉన్నారు. రాజ్యానికి శత్రుభయం లేకుండా స్థిరమైన పాలన చేశాడు. అతడంటే ప్రజలకు అభిమానం, భయం, భక్తి ఉండేవి. మంత్రుల సలహాలు, సామంతుల అభిప్రాయాలకు విలువనిచ్చి రాజ్యపాలన చేసిన గణపతిదేవుడు వృద్ధాప్యం వల్ల రుద్రమదేవికి పట్టాభిషేకం చేయాలనుకున్నాడు. ఒక స్త్రీని రాజుగా చేస్తే రాబోయే పరిణామాలు ఎట్లా ఉంటాయి అనే ఆలోచనలో పడి మంత్రుల సలహాలు, అభిప్రాయాలు తీసుకున్నాడు.

*ప్రశ్నలు:*

1. గణపతిదేవుని కూతురు రుద్రమదేవి. ( )
2. సామంతులు గణపతిదేవునికి అణగిమణగి ఉండేవారు. ( )
3. గణపతిదేవుడు శక్తివంతుడైన రాజు. ( )
4. వృద్ధాప్యం వల్ల రుద్రమదేవిని రాణిగా చేయాలనుకున్నాడు. ( )
5. గణపతిదేవుడు మంత్రుల సలహాలు తీసుకునేవాడు కాదు. ( )

[Turn Over

https://www.telanganaboard.com

***ఆ) క్రింది పద్యాన్ని చదివి, సరియైన జవాబు గుర్తించండి.***

తల నుండు విషము ఫణికిని
వెలయంగా తోకనుండు వృశ్చికమునకున్
దల తోక యనక యుండును
ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ!

***ప్రశ్నలు:***

6. 'ఫణి' అనగా
   A) తేలు B) పాము C) జెర్రి D) పురుగు

7. తేలుకు విషము ఎక్కడ వుంటుంది ?
   A) తల B) నాలుక C) తోక D) కంఠం

8. ఖలుడు-అనగా
   A) మూర్ఖుడు B) గుణవంతుడు
   C) ధనవంతుడు D) విద్యావంతుడు

9. నిలువెల్ల విషము ఉండునది ఎవరికి ?
   A) పాము B) తేలు C) మూర్ఖుడు D) జెర్రి

10. పై పద్యానికి మకుటం ఏది ?
    A) ఫణి B) వృశ్చికము C) వేమా! D) సుమతీ!

***ఇ) క్రింది పద్యాలలో ఒకదానికి భావం రాయండి.***

11. పరులకు సోదరులకు భూ
వరులకుఁగొనరాదు సర్వవశ్యము తా నె
వ్వరికిచ్చినఁ గోటి గుణో
త్తర వృద్ధి భజించు విద్య తన ధన మెపుదున్.

*(లేదా)*

సత్పురుషుల మైత్రి సలుపగా మనసిమ్ము
కమల నయన నిన్ను గాంచనిమ్ము
విశ్వశాంతి కోరు విజ్ఞానమేయిమ్ము
చిద్విలాస బాస! శ్రీనివాస!

*[Contd..on 3rd]*

https://www.telanganaboard.com

*II. స్వీయ రచన–సృజనాత్మకత (40 మార్కులు)*

*స్వీయ రచన: (32 మార్కులు)*

*అ) క్రింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో జవాబులు రాయండి.* *4×4=16*

12. కమలాకరున్ని అవివేకి అని అనడానికి కారణాలేమిటి ?
13. కొరవి గోపరాజు గూర్చి రాయండి.
14. ఊరిలో చెరువు ఉండడం వలన కలిగే కొన్ని ప్రయోజనాలను తెలుపండి.
15. అబ్దుల్ కలామ్‌ను వారి ఉపాధ్యాయులు ఎలా ప్రోత్సహించేవారు ?

*ఆ) క్రింది ప్రశ్నలలో ప్రతిభాగం నుండి ఒక ప్రశ్నకు పదేసి వాక్యాలలో జవాబులు రాయండి.* *2×8=16*

16. 'పల్లె అందాలు' పాఠ్యభాగంలో కవి పల్లెను ఏ విధంగా వర్ణించాడు ?

*(లేదా)*

చదువు గురించి కమలాకరుని తండ్రి చెప్పిన విషయాలేవి ? వాటికి కమలాకరుడు ఏవిధంగా ప్రభావితం చెందాడు ? https://www.telanganaboard.com

17. వృద్ధులకు సేవచేయడం మన బాధ్యత. వివరించండి.

*(లేదా)*

'అమ్మ జ్ఞాపకాలు' పాఠం ఆధారంగా కుటుంబం కోసం అమ్మ ఏవిధంగా కృషిచేస్తుందో తెలుపండి.

*ఇ) క్రింది ప్రశ్నల్లో ఒకదానికి సృజనాత్మక సమాధానం రాయండి.* *1×8=8*

18. మనిషి మనుగడకు చదువు చాలా అవసరం. చదువు వలన ఉన్నతులు కావచ్చు. అలాంటి చదువు ఆవశ్యకతను తెలుపుతూ, మిత్రునికి లేఖ రాయండి.
19. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమంగా కొనసాగుతున్న హరితహారంలో భాగంగా మొక్కలు నాటడం యొక్క ప్రాధాన్యతను తెలుపుతూ, నినాదాలు/సూక్తులు రాయండి.
20. పచ్చదనంతో తులతూగే పల్లెల అందాలను వర్ణిస్తూ కవిత రాయండి.

* * * * *